క్లుప్తంగా

ఉద్యోగులు బారులు తీరారు



పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న ఆర్‌ఓ మోహనరావు

రాజంపేట : జిల్లాలో రాజంపేటలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ అత్యధికంగా జరిగింది. 90 శాతంగా పోలింగ్ నమోదైంది. ఆదివారం రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. రాజంపేటలో 1547 పోస్టల్ బ్యాలెట్స్ ఓట్లు ఉండగా, 1386 ఓట్లు పోలయ్యాయి. ఉదయం నుంచి ఓటింగ్ కోసం ఉద్యోగులు బారులు తీరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. కాగా పోలింగ్ కేంద్రాన్ని ఆర్‌ఓ మోహన్‌రావు పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పోస్టల్ బ్యాలెట్ ఉన్నవారికి ఆదివారం, సోమవారం ఓటు వేసుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. అలాగే 80 ఏళ్ల పైబడి పోలింగ్ కేంద్రానికి రాలేని వారికి వారి ఇంటి వద్దనే ఓటు సౌకర్యం వినియోగించుకునేలా పకడ్బందీగా చర్యలు తీసుకున్నామన్నారు.

గ్లాస్ గుర్తుకు ఓటేస్తే బీజేపీకి వేసినట్టే



వక్ఫ్ బోర్డు డైరెక్టర్ సుంకేసుల రఫీ

ఓబులవారిపల్లె : కూటమిలోని జనసేన పార్టీ గ్లాసు గుర్తుకు ఓటు వేస్తే బీజేపీకి ఓటు వేసినట్లేనని జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ సుంకేసుల రఫీ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్ రెడ్డిని ఎదుర్కోలేక కనీసం అన్ని నియోజకవర్గాల్లో సొంతంగా అభ్యర్థులను నిలబెట్టుకోలేక కుమ్మక్కై కేంద్రంలోని భారతీయ జనతా పార్టీతో పొత్తు పెట్టుకొన్నారన్నారు. దేశంలో ప్రాంతాలు, కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి ఎన్నికల్లో లబ్ధి పొందాలనే వ్యూహాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. మైనార్టీల వెనుకబాటు తనాన్ని గుర్తించిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వారికి నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. ఆయన కుమారుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రిజర్వేషన్‌ను కొనసాగిస్తున్నారన్నారు. కేంద్రంలోని బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్ తీసేస్తామని ప్రకటించడంతో మైనార్టీల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. రాష్ట్రంలోని ముస్లిందరూ ఆలోచన చేయాలని దేశంలో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలకు మద్దతు ఇవ్వకూడని గ్లాస్ గుర్తుకు ఓటు వేసిన, సైకిల్ గుర్తుకు ఓటు వేసిన పరోక్షంగా బీజేపీకి ఓటు వేసినట్లేనని ఆయన స్పష్టం చేశారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి

సిద్దవటం : మండలంలోని నేకనాపురం హరిజనవాడకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త మద్దెల రమణయ్య(45) శనివారం రాత్రి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో తలలో రక్తనాళాలు చిట్లి కుప్పకూలిపోయి మృతి చెందారు. మృతుని భార్య పాలకొండమ్మ జీవనాధారం కోసం రెండు నెలల కిందట కువైట్‌కు పోయింది. మృతునికి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తె కలరు. సమాచారం తెలుసుకున్న రాజంపేట వైఎస్‌ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి తనయుడు ఆకేపాటి సాయిభరత్‌రెడ్డి ఆదివారం నేకనాపురానికి విచ్చేసి రమణయ్య మృతదేహం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన అంత్యక్రియలకు గాను రూ.10 వేలు వారి కుటుంబానికి అందజేశారు. ఈయన వెంట సర్పంచ్ ఈశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఎల్లారెడ్డి, టి.వెంకట సుబ్బారెడ్డి, పుల్లారెడ్డి, వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు శోభన్‌రెడ్డి, బొగ్గిడి శివరామిరెడ్డి తదితరులు ఉన్నారు.

హామీల అమలు జగనన్నకే సాధ్యం



ఈవీఎం నమూనాలతో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సిద్దవటం : ఇచ్చిన హామీలను నేరవేర్చడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని వైఎస్‌ఆర్‌సీపీ సేవాదళ్ మండల కన్వీనర్ ఆలం క్రిష్ణచైతన్య, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ గోపాలస్వామి, వైఎస్‌ఆర్‌సీపీ నాయకుడు హిదయతుల్లా తెలిపారు. మండల కేంద్రంలోని మంగళవీధి, బేల్దారివీధి, గాం.దీవీధి, చాకలి వీధి, మెయిన్ బజార్‌లలో ఆదివారం వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేస్తూ నమూనా ఈవీఎంలతో ఓట్లు ఎలా వేయాలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ముఖ్యమంత్రి ఇవ్వని విధంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించారన్నారు. వైఎస్‌ఆర్ సీపీ రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డికి, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కె.పెంచలయ్య, విజయవర్ధన్, వి.పుల్లయ్య, జిలాని, ఉమామహేశ్వర్, వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నడూ అభివృద్ధి రుచి చూడని ఒంటిమిట్ట మండలంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక అభివృద్ధిని రుచి చూపింది. 2019లో ఏర్పాటైన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మండలం సమగ్రాభివృద్ధి సాధించేలా చర్యలు తీసుకుంది. మౌలిక వసతులు కల్పన నుంచి విద్యాభివృద్ధి వరకు అన్నింటికీ ప్రాధాన్యత ఇస్తూ ముందుకు వెళ్లారు. ఈ ఐదేళ్ల కాలంలో మండల రూపురేఖలు మారేలా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రస్థానంపై ×సాక్షి₹ ప్రత్యేక కథనం. – ఒంటిమిట్ట



ఏకశిలానగరి

అభివృద్ధితో విరాజిల్లి

- ప్రజల వద్దకే పాలన కేంద్రాలుగా సచివాలయాలు
- గ్రామాలకు అందం తెచ్చేలా నూతన ప్రభుత్వ భవనాలు
- విద్య, వైద్యానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పెద్దపీట

సచివాలయాలు.. సేవా కేంద్రాలు

మండల వ్యాప్తంగా తొమ్మిది సచివాలయాలను ప్రభుత్వం నిర్మించింది. ఒక్కో సచివాలయానికి రూ. 44 లక్షలతో పనులు పూర్తి చేశారు. గతంలో చిన్న సమస్యకు కూడా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రజలు తిరిగేవారు. ప్రస్తుతం అటువంటి పరిస్థితులు లేకుండా సచివాలయాలు ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సచివాలయాల నిర్మాణంతో నెరవేరింది. ఈ వ్యవస్థతో గ్రామాల్లోని ప్రజలకు ఇంటి వద్దకే పరిపాలన అన్నట్టుగా సర్టిఫికెట్లు, ప్రభుత్వ పథకాలు, వృద్ధులకు పింఛన్లు తదితర సేవలు అందుబాటులోకి వచ్చాయి. దీంతో అన్ని అవసరాలు స్థానికంగానే తీరుతుండటంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వ్యవసాయానికి అండగా ఆర్బీకేలు..

రైతులకు గ్రామాల్లోనే వ్యవసాయం, అనుబంధ సేవలు అందించడమే లక్ష్యంగా రైతు భరోసా కేంద్రాలను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మేలైన వ్యవసాయ పద్ధతులు, విత్తన, ఎరువుల పంపిణీ సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకుంది. గతంలో విత్తనాలు, ఎరువులు కోసం మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి. కానీ నేడు ఆ పరిస్థితి లేకుండా వ్యవసాయానికి సాయం అందిస్తూ రైతులకు బాసటగా నిలుస్తున్నారు.

నాడు – నేడుతో బడులకు అందలం

గత ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందనేది జగమెరిగిన సత్యం. పేదలు, బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించడం ప్రభుత్వ బాధ్యత కాదని గత ప్రభుత్వం బాహాటంగానే తెలియజేశారు. కానీ నేడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోకి వచ్చాక విద్యకు అగ్ర ప్రాధాన్యత ఇచ్చారు. పాఠశాలల రూపురేఖలు మార్చడమే కాకుండా విద్యార్థులకు అందించే బోధనా పద్ధతిలోనూ సమూల మార్పులను తీసుకొచ్చింది. ఒంటిమిట్ట మండలంలో 28 పాఠశాలలకు రూ. 10 కోట్లతో అన్ని సౌకర్యాలు కల్పించారు.

ప్రజారోగ్యమే మహాభాగ్యం

ఒంటిమిట్ట మండలంలో రూ. 1.30 కోట్లతో మొత్తం ఆరు విలేజ్ క్లినిక్‌ల నిర్మాణం జరిగింది. ఈ విలేజ్ క్లినిక్‌ల ద్వారా గ్రామాలలో రోగులకు వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. గతంలో చిన్న వ్యాధి సోకినా పట్టణాలకు వెళ్లి చికిత్స చేసుకునే స్థితి నుంచి నేడు గడప వద్దకే వైద్యం అందేలా చేసింది. గ్రామాల్లోనే 16 రకాల వ్యాధులకు చికిత్స అందించేలా చర్యలు తీసుకుంది.

డిజిటల్ లైబ్రరీలలో ప్రపంచ జ్ఞానం లభ్యం

మండలంలో రూ. 1.50 కోట్లతో మొత్తం తొమ్మిది డిజిటల్ లైబ్రరీల నిర్మాణం జరుగగా ఈ డిజిటల్ లైబ్రరీ ద్వారా ప్రతి గ్రామ పంచాయతీలోని విద్యావంతులు ప్రపంచంలో జరిగే అన్నింటి పైన అవగాహన కల్పిగి మేథస్సును పెంచుకోగలుగుతున్నారు.

పాడి రైతుల అభివృద్ధి కోసమే పాల కేంద్రాలు

ఒంటిమిట్ట మండలంలో రూ. 1.10 కోట్లతో మొత్తం ఏడు పాల కేంద్రాలను నిర్మించగా ఈ పాల కేంద్రాల ద్వారా పాడి రైతుల నుంచి పాలు కొనుగోలులో ఎలాంటి అవకతవకలు లేకుండా వారికి గిట్టుబాటు ధర అందించి వారి కాళ్లపై వారు నిలబడేలా చేశారు.

కొత్తరూపు సంతరించుకున్న ప్రభుత్వ కార్యాలయాలు

మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయం ఎన్నో ఏళ్లుగా పునరాభివృద్ధికి నోచుకోక బోసిపోయింది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక రూ. 42 లక్షల వ్యయంతో అధునాతన హంగులతో అభివృద్ధి చేశారు. అలానే శిథిలావస్త దవలో ఉన్న మండల రెవెన్యూ కార్యాలయాన్ని రూ. 45 లక్షల వ్యయంతో పునరాభివృద్ధి చేసి నూతన హంగులను అద్దారు.

షాదీఖానా పునరాభివృద్ధి

ఒంటిమిట్టలో ఎన్నో ఏళ్లుగా పునరాభివృద్ధికి నోచుకోని షాదీకానా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక రూ. 10 లక్షల వ్యయంతో నూతన హంగులను నిర్మించి అందంగా నిర్మించారు.

మూడు కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం

ఒంటిమిట్ట మండలంలో ఎన్నో ఏళ్లుగా సీసీ రోడ్లకు నోచుకోని ఎనిమిది పంచాయతీలకు గాను రూ.3కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు వేయించారు.

రాములోరి సన్నిధి.. అభివృద్ధితో వెలుగొంది

ఆంధ్రా భద్రాదిగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి పుణ్యక్షేత్రమైన ఒంటిమిట్టలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. అందులో జాంబవంతుని విగ్రహానికి సంబంధించి రూ. 50 లక్షలు, 2024 బ్రహ్మోత్సవాలకు గాను కల్యాణ వేదిక అభివృద్ధి పనులకు రూ. 2.5 కోట్లు, పార్వేటి మండలానికి రూ. 50 లక్షలు, రామతీర్థం పునరాభివృద్ధికి రూ. 30 లక్షలు వెచ్చించారు.



జాంబవంతుని విగ్రహం



ఒంటిమిట్ట ఎంపీడీఓ కార్యాలయం



గంగపేరూరు విలేజ్ క్లీనిక్



ఒంటిమిట్ట సచివాలయం



పార్వేటి మండపం



రైతు భరోసా కేంద్రం

పేదల ఊపిరి సీఎం వైఎస్ జగన్



సుండుపల్లెలో ప్రచారం చేస్తున్న ఆకేపాటి

సుండుపల్లె(రాజంపేట) : పేదల ఊపిరి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి అన్నారు. ఆదివారం సుండపల్లె మండల కేంద్రంలోని పోలిమేరపల్లె, చిన్నగొల్లపల్లె పంచాయతీల్లోని కమ్మగుట్టపల్లె, పెద్దపల్లి, దూదిమాదిగపల్లె, అన్నదానం వారిపల్లె, మల్లప్పగారిపల్లెతోపాటు పలు గ్రామాల్లో ఆకేపాటి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి అయితేనే పేదల అభ్యున్నతికి దోహదం చేసిన సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నది ఓటర్లు గుర్తించుకోవాలన్నారు. ప్రజల పక్షాన ఒకేఒక్కడు ఎన్నికల బరిలోకి దిగిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ ఎన్నికలలో పొత్తుపార్టీలు ఎన్ని వచ్చిన సీఎం వైఎస్ జగన్ విజయాన్ని ఎవరు ఆపలేరన్నారు. ఎన్ని కుట్రలు, ఎన్ని దుష్ప్రచారాలు చేసిన పేద ప్రజలు వైఎస్సార్‌సీపీ పక్షాన ఉన్నారన్నారు. ఎంపీ అభ్యర్థి పీవీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ముఖ్యనేతలు యర్రపురెడ్డి అజయ్‌రెడ్డి, అజంతమ్మ, మండల కన్వీనరు రామస్వామిరెడ్డి, జేసీఎస్ కన్వీనరు రెహమాన్‌ఖాన్, జెడ్పీటీసీ ఇస్మాయిల్, సర్పంచి రామజయచంద్ర, ఎంపీటీసీలు సోమశేఖర్‌రెడ్డి, నాగేశ్వరరావు, స్థానిక నేతలు నాగశివాజీ, రవి, సుబ్బరాము, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవడమే లక్ష్యం

ఎన్నికల ప్రచారంలో కువైట్ వైఎస్సార్‌సీపీ కమిటీ



ఎన్నికల ప్రచారంలో ఎన్‌ఆర్‌ఐ కమిటీ సభ్యులు, ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి

ఓబులవారిపల్లె : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడమే లక్ష్యం అని ఎన్‌ఆర్‌ఐ సంఘం నాయకులు, కువైట్ వైఎస్‌ఆర్‌సీపీ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి పేర్కొన్నారు. కువైట్, గల్ఫ్ ఎన్‌ఆర్‌ఐలు ప్రారంభించిన వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచార బస్సుయాత్ర ఆదివారం కొర్లకుంట గ్రామానికి చేరుకుంది. ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి ఎన్‌ఆర్‌ఐ సంఘం నాయకులతో కలిసి కొర్లకుంట గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముమ్మడి బాలిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా విదేశాల నుంచి వైఎస్సార్‌సీపీ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు వచ్చామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి బస్సు యాత్రను ప్రారంభించారని రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా రైల్వేకోడూరు నియోజవర్గంలో ఎన్నికల ప్రచారం కోసం రావడం జరిగిందని తెలిపారు. అనంతరం గడప గడపకు వెళ్లి రెండు ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని సీఎంగా జగన్‌ను మరోసారి గెలిపించాలని వారు కోరారు. అంతకుముందు కువైట్ గవర్నరింగ్ కౌన్సిల్ సభ్యులు వీపీ రామచంద్రారెడ్డి బస్సు యాత్రకు వచ్చిన నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు వత్తలూరు రోహిణీకుమార్‌రెడ్డి, గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ వీఐ కన్వినర్ గోవింద నాగరాజు, కో–కన్వినర్‌లు రమణయాదవ్, పొన్నూరు చంద్రశేఖర్‌రెడ్డి, మర్రి కళ్యాణ్, స్థానిక ఉప సర్పంచ్ ముక్కా రూపేష్‌కుమార్‌రెడ్డి, సిద్దారెడ్డి, తుంగ గంగాధర్‌రెడ్డి, ముక్కా సురేంద్రారెడ్డి, ముక్కా దేవేందర్‌రెడ్డి, పోలి నరసారెడ్డి, నారం రెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ముక్కా జనార్దన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించండి

ఓబులవారిపల్లె : ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులుకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చెన్నరాజుపోడు పంచాయతీలో మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు టంగుటూరి కృష్ణారెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ సుంకేసుల రఫీ నాయకులతో కలిసి సాయికిషోర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గెలిపించాలని కోరారు. అబద్ధాపు హామీలను విశ్వసిస్తే మోసపోక తప్పదని టీడీపీ మ్యానిఫెస్టోను ఉద్దేశించి ప్రజలకు తెలియజేశారు. సర్పంచ్‌లు సుంకేసుల ఇబ్రహీం, జరుగు నారాయణరెడ్డి, పోలి పాపిరెడ్డి, ఆశ్వ ఈశ్వరయ్య, ఎంపీటీసీ కీర్తిపాటి సుజాత, రోహిణికుమార్‌రెడ్డి, నందలూరు వెంకటసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నరసింహరెడ్డి, దశరథరామరాజు, మైనార్టీ నాయకులు సయ్యద్ ఖాదర్‌బాషా, షేక్ మౌలా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

క్షత్రియులకు ప్రాధాన్యతనిచ్చింది వైఎస్సార్‌సీపీనే

- మీకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి ముందుంటాం
- క్షత్రియ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల



మాట్లాడుతున్న ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, చిత్రంలో ప్రభుత్వవిప్ కొరముట్ల



ఆత్మీయ సమావేశానికి హాజరైన క్షత్రియ నాయకులు

రైల్వేకోడూరు : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే క్షత్రియులకు అధిక ప్రాధాన్యత లభించిందని ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని రాజ్ కన్వెన్షన్ సెంటర్‌లో స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని క్షత్రియుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో క్షత్రియులకు ఐదు ఎమ్మెల్యే సీట్లు, ఒక ఎంపీ స్థానాన్ని కేటాయించామన్నారు. క్షత్రియులకు ఎమ్మెల్సీ పదవులు సైతం ఇచ్చి వారిపట్ల ఉన్న గౌరవాన్ని జగనన్న చాటుకున్నారన్నారు. రానున్న రోజుల్లో కడప, అన్నమయ్య జిల్లాల నుంచి క్షత్రియులు శాసనసభకు పోటీ చేసేలా అవకాశం కల్పిస్తామని తెలియజేశారు. తనను ఎంపీగా, ఎమ్మెల్యేగా కొరముట్ల శ్రీనివాసులను ఈ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఏ సమస్య వచ్చినా ఆదుకోవడానికి తాము సిద్ధంగా ఉంటామని తెలిపారు. మళ్లీ జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వస్తే క్షత్రియులకు రాజకీయ ప్రాధాన్యత పెరుగుతుందని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో అన్ని రకాల అభివృద్ధి పనులు జరిపించి అభివృద్ధి పథంలో నడిపించామన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులు అత్యధిక ర్యాంకులు సాధించాడం వైఎస్సార్‌సీపీ విజయమేనని తెలియజేశారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి పాటుపడ్డామని గుర్తుచేశారు. చంద్రబాబును నమ్మడం అంటే కొండ చిలువ నోట్లో తల పెట్టినట్టే అని ఎద్దేవా చేశారు. ఎలాగూ అధికారంలోకి రానన్న నమ్మకంతో మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు సాధ్యం కాని హామీలు ఇస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమం విషయంలో గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా గమనించి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కాగా ఓబులవారిపల్లె మండలం బొమ్మవరం గ్రామానికి చెందిన టీడీపీ ముఖ్య నాయకుడు ఎల్.సిద్దేశ్వరరాజు ఆదివారం ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు సమక్షంలో వైఎస్సార్‌సీపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కెజిఎఫ్ యాక్టర్ రామచంద్రరాజు అలియాస్ గరుడా, సీనియర్ నాయకులు శివరామరాజు, మార్కెట్ కమిటి చైర్మన్ సుబ్బరామరాజు, గుంటిమడుగు సుధాకర్ రాజు, ఓబులవారిపల్లె వైస్ ఎంపీపీ గౌరిశంకర్‌రాజు, విక్రమ్‌వర్మ, వైఎస్సార్‌సీపీ ఎన్‌ఆర్‌ఐ కోఆర్డినేటర్ దినకర్‌రాజు, కంపరాజు నాగేంద్రరాజు, మాజీ శ్యాప్ డైరెక్టర్ ప్రతాప్‌రాజు, సర్పంచ్‌లు చంద్రశేఖర్‌రాజు, ఎల్.గంగురాజు, చంద్రరాజు, సుదర్శన్‌రాజు, శివశంకర్‌రాజు, న్యాయ వాది వెంకట్రామరాజు, ఎంపీటీసీ జనార్దన్‌రాజు, గిరిబాబు, సుబ్రమణ్యంరాజు, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మల్లీశ్వరి సంగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గిరిజా రాజు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన కావాలంటే జగనే రావాలి

సిద్దవటం : రాష్ట్రంలో సంక్షేమ పాలన కావాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన మళ్లీ రావాలని, అందుకోసం ప్రజలు వైఎస్‌ఆర్‌సీపీకి ఓట్లు వేసి గెలిపించాలని వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు శోభన్‌రెడ్డి తెలిపారు. సిద్దవటం మండలంలోని బొగ్గిడివారిపల్లె గ్రామ పంచాయతీలో ఆదివారం వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు శోభన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన డమ్మి ఈవీఎం తీసుకొని ప్రజలకు ఓటు ఎలా వేయాలో వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డికి, ఎంపీ మిథున్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రోశిరెడ్డి, ఉప సర్పంచ్ ఎల్లారెడ్డి, పార్టీ నాయకులు మల్లేశ్వర్‌రెడ్డి, పుల్లారెడ్డి, రాయుడు, బొగ్గిడి శివరామిరెడ్డి, పి.సుబ్బారెడ్డి, ఎల్‌బిసీ గంగిరెడ్డి, బత్తల సుదాకర్, జి.సుబ్బరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ బహిష్కరణ

పెనగలూరు (ఓబులవారిపల్లె): మండలంలోని సింగనమల సర్పంచ్ శివకుమార్‌ను వైఎస్సార్‌సీపీ నుంచి బహిష్కరిస్తున్నట్లు మాజీ జెడ్పీటీసీ సభ్యుడు నరసింహులు, ముదిరాజ్ సంఘం రాష్ట్ర డైరెక్టర్ గుండ్లూరు ఈశ్వరయ్యలు తెలిపారు. ఆదివారం సాయంత్రం సింగనమలలో వారు విలేకరులతో మాట్లాడారు. సర్పంచ్ ఎన్నికలలో వైఎస్సార్ సీపీ తరఫున సర్పంచ్‌గా శివను గెలిపించామని, కానీ ఇటీవల పార్టీకి వ్యతిరేకంగా నడుస్తుండటంతో అతన్ని పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్టు తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేష్, రమణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం వైఎస్ జగన్

ముమ్మరంగా ప్రచారం నిర్వహించిన రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి



ఎంపీ మేడా రఘునాథరెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న ఈదురపల్లి గ్రామస్తులు

నందలూరు(రాజంపేట) : అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలు, కుల, మతాలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, అలాంటి మహోన్నత వ్యక్తిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందని రాజ్యసభ సభ్యులు ఎంపీ మేడా రఘునాథరెడ్డి, ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం నందలూరు గ్రామ పంచాయతీ ఈదరపల్లి గ్రామంలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి సోదరుడు భూమన శివశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ముందుగా ఈదరపల్లి గ్రామస్తులు బాణసంచా పేలుస్తూ హారతితో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్ వంటి శాశ్వత భవనాలు నిర్మించి ఇంటి వద్దకే పాలన అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వారు కొనియాడారు. అనంతరం ప్రతి గడపకు వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధిని ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఓటరును అభ్యర్థించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జీవీ సుబ్బారెడ్డి, రాజంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యోగీశ్వర్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ కరిముల్లా ఖాన్, అరిగెల సౌమిత్రి, అరిగె మణి, కొర్లకుంట సుధాకర్, అరిగె నాని, సోమిశెట్టి ప్రభాకర్, పెనుబాల, నాగసుబ్బయ్య, కాకి చంద్ర, పసుపులేటి ప్రతాప్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి



ప్రజలకు ఎన్నికల నమూనా పత్రాన్ని అందజేస్తున్న ఆకేపాటి సాయిభరత్‌రెడ్డి, నేతలు

ఒంటిమిట్ట : రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఆకేపాటి సాయి భరత్‌రెడ్డి కోరారు. ఆదివారం మండల పరిధిలోని ఇబ్రహీంపేట, చిన్నకొత్తపల్లి గ్రామాలలో సర్పంచ్ కూండ్ల ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం గడప గడపకు తిరిగి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపు కోసం ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు గజ్జల శ్రీనివాసులరెడ్డి, సర్పంచులు, నాయకలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

భక్తులతో కిటకిట


సంతానం కోసం అమ్మవారికి మొక్కుతున్న మహిళలు

గుర్రంకొండ : మండలంలోని చెర్లోపల్లెలో వెలసిన రెడ్డెమ్మతల్లి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లోని దిగువ తొట్లివారిపల్లెలో ఆకు పసరు తీసుకున్న మహిళలు అమ్మవారి కోనేట్లో స్నానమాచరించారు. అనంతరం తడి బట్టలతో అమ్మవారికి బంగారు, వెండి, చీరె సారె సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తి శ్రద్ధలతో తలనీలాలు సమర్పించారు. హిందువులతోపాటు ముస్లీం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి దర్శించుకున్నారు.

పోస్టల్ బ్యాలెట్‌లో 67.8 శాతం పోలింగ్


పీలేరులో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ జరుగుతున్న దృశ్యం

పీలేరు: పీలేరు అసెంబ్లీ 163 నియోజకవర్గానికి సంబంధించి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ నందు 67.8 శాతం పోలింగ్ నమోదైనట్లు ఆర్వో ఫర్మాన్ అహ్మద్ తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. నియోజక వర్గంలో మొత్తం 2507 ఓట్లకుగానూ, 1702 ఓట్లు నమోదైనట్లు తెలిపారు. సోమవారం, మంగళవారం పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవచ్చునని చెప్పారు. పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పరిశీలించారు. అలాగే వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి పరిశీలించారు.

నేడు ఎస్సీల ఆత్మీయ సమావేశం


పీలేరు : వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో స్థానిక షఫీ కల్యాణ మండపంలో సోమవారం ఎస్సీల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు గుండ్లూరు సదాశివకుమార్, గుండ్లూరు రాజేశ్వరి తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటలకు జరిగే ఈ సమావేశంలో ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పాల్గొంటారన్నారు. ఎస్సీలు అధిక సంఖ్యలో తరలివచ్చి సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

దేశాభివృద్ధిలో యువతదే కీలకపాత్ర

మదనపల్లె సిటీ : దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని సహస్ర సీమాబల్ కమాండర్ ఇన్‌స్పెక్టర్ లోకేష్‌కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక చిత్తూరు రోడ్డులోని ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీలో విద్యార్థులకు సందేశాన్ని ఇచ్చారు. దేశ జనాభాలో యువత ప్రధాన సహకారి కాబట్టి వారి సాధికారిక మార్పుని కలిగిస్తుందన్నారు. యువత దేశానికి ఉపయోగపడే సరికొత్త ఆలోచనలు, నైపుణ్యాలతో నిండి ఉందన్నారు. దేశానికి వెన్నుముకలాంటి వారిని యువత సక్రమమైన మార్గంలో నడిస్తే దేశానికి మేలు కలుగుతుందన్నారు. కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ ఎస్.రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ సతీష్‌బాబు, సెకండ్ ఇన్ కామండెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

గాలివీడు.. అభివృద్ధి చూడు

గాలివీడు మండలం అభివృద్ధి పథంలో దూసుకెళుతోంది. గ్రామీణ ప్రాంతాలు పట్టణాలుగా రూపు దిద్దుకుంటున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా మారుమూల గ్రామాలలో సైతం తారురోడ్లు, సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేశారు. వీధి ముంగిటే సచివాలయం కొలువుదీరి గాంధీజీ కన్న కలలను సాకారం చేస్తూ ప్రజల వద్దకే పాలన వచ్చింది. రైతులు మండల కేంద్రం చుట్టూ తిరగకుండా రైతు భరోసా కేంద్రాలు.. నాణ్యమైన సేవలు అందిస్తున్నాయి. ఇంటి చెంతనే వైద్యం అందుతోంది. వెలిగల్లుతో సాగు నీటికి పరిష్కారం లభించడంతో మండలంలోని పలు గ్రామాల వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


వెలిగల్లు రిజర్వాయర్ నుంచి దిగువకు నీటి విడుదల

గాలివీడు : రాయచోటి నియోజకవర్గం గాలివీడు మండలంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి పరుగులు పెట్టింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 15 పంచాయతీల్లో ప్రజలకు సేవలు సులువయ్యాయి. రైతులకు అన్ని విధాలా అందుబాటులో ఉండేలా 15 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటుచేశారు. ఇందుకోసం ఒక్కొక్క కేంద్రం నిర్మాణానికి రూ.20 లక్షలు ఖర్చు చేశారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు ఎరువులు, విత్తన కాయలు కావాలంటే వ్యయ ప్రయాసలు పడాల్సిందే. ఈ ప్రభుత్వం ఏర్పడ్డాక దూరప్రాంతాల వెళ్లకుండా గ్రామంలోని ఆర్బీకేల్లోనే అన్నీ అందుబాటులోకి వచ్చాయి.

- **వెలిగల్లు నీటితో.. పంటల సాగు**

వైఎస్సార్ వెలిగల్లు రిజర్వాయర్ నీటితో దాదాపు 24వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రాయచోటి పట్టణం, గాలివీడు టౌన్, నూలివీడుకు నీటి సమస్య లేకుండా పథకాల నిర్మాణం జరిగింది. కుడి కాలువను శుభ్రం చేయించి 30 చెరువులకు నీటిని నీరందించడంతో పదివేల ఎకరాల్లో వరి, వేరుశనగర, కూరగాయల పంటలు సాగుచేశారు.

- **పర్యాటకులకు నిలయం**

గాలివీడు మూడు జిల్లాల సరిహద్దు కేంద్రంగా ఉండడం. వెలిగల్లు రిజర్వాయర్ వద్ద ప్రభుత్వం ఆహ్లాద వాతావరణంలో పార్కు ఏర్పాటుచేయడంతో పర్యాటకులకు నిలయంగా మారింది. మండలంతోపాటు పక్క ప్రాంతాల వారు ఇక్కడకు వచ్చి సేద తీరుతుంటారు. రిజర్వాయర్ సమీపంలోని గండిమడుగు ఉమామహేశ్వర స్వామి ఆలయంలో దర్శనం కోసం వచ్చే భక్తులకు సౌకర్య వంతంగా మారింది.

- **రూ20 కోట్లతో గ్రామాల అభివృద్ధి**

గాలివీడు మండలంలోని పలు గ్రామాలలో గ్రామ సచివాలయాలు, ఆరోగ్య కేంద్రాలు, పాల డైరీలు, అగ్రికల్చర్ మార్కెట్ గోడౌన్, డిజిటల్ లైబ్రరీలు, ఇతర భవన నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం గత ఐదేళ్లలతో భారీగా నిధులు వెచ్చించింది. రూ.20 కోట్లతో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు జరగడంతో ప్రజలకు సేవలు అందుబాటులోకి వచ్చాయి.

- **అభివృద్ధికి పెద్దపీట**

మండలంలోని నూలివీడు–పందికుంట–కొర్లకుంట రహదారి మరమ్మత్తులకు రూ.61లక్షలు, రోడ్డు విస్తరణకు రూ.4.60 కోట్లు, గాలివీడు కేంద్రంలో నాలుగు రోడ్ల విస్తరణకు రూ.7 కోట్లు, నూలివీడు – కొర్లకుంట మరమ్మతులకు రూ.2 కోట్లు, రాజంపేట– కదిరి రోడ్డుకు రూ.5.89 కోట్లు, కోనంపేట–గాలివీడు రోడ్డుకు రూ.1.20 కోట్లు, నిమ్మనపల్లె–గాలివీడు– గుర్రంకొండ రోడ్డుకు రూ.14.93 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. దీంతో మండలంలోని ప్రతి రెండు గ్రామాల మధ్య లింకురోడ్లు, గ్రామాల్లో సీసీరోడ్లు వేయించింది.


కుడికాలువను యంత్రాలతో శుభ్రం చేయిస్తున్న దృశ్యం

- **రైతులకు నాణ్యమైన విద్యుత్తు**

మండల రైతులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా అందేలా సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సీసీపల్లె, అరవీడు, గుండ్ల చెరువు గ్రామాల్లో 33 కేవీ సబ్ స్టేషన్లు మంజూరు చేసింది. గోపనపల్లెలో 132 విద్యుత్తు సబ్ స్టేషన్‌ను ప్రభుత్వం ఇటీవల ప్రారంభించింది. వ్యవసాయం బోర్లకు అనుసంధానంగా 700 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను వేగంగా ప్రభుత్వం అందించింది. దీంతోపాటు అక్కచెల్లెమ్మల 1050 డ్వాక్రా గ్రూపులకు గానూ గాను 650 గ్రూపులకు రూ.16 కోట్లు అందించి వారి భవిష్యత్తుకు భరోసా నిచ్చింది.


మండల కేంద్రంలో నాలుగు రోడ్ల విస్తరణ


కుడికాలవ ద్వారా పరుగులు పెడుతున్న సాగునీరు


నూతన డిజిటల్ లైబ్రరీ భవనం

నాడు నేడుతో పాఠశాలల అభివృద్ధి


గాలివీడులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు హంగులు

గత ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. కోట్ల రూపాయలు మంజూరు చేసి భవనాలు, సౌకర్యాలు, ఇతరత్రా సమకూర్చింది. గాలివీడు మండలంలో 52 పాఠశాలల అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.5.12 కోట్లు మంజూరు చేసింది. పనులను నాణ్యతగా పూర్తిచేసి పేద పిల్లలకు కార్పొరేట్ విద్య అందేలా అన్ని రకాల మౌలిక వసతులతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చివేసింది.

ప్రజల వైద్యం కోసం..

మండల ప్రజలకు నాణ్యతతో కూడిన వైద్యం అందించాలనే సంకల్పంతో ప్రతి గ్రామ సచివాలయానికి అనుసంధానంగా 11 హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేసింది. ఒక్కొక్క నిర్మాణానికి రూ.18 లక్షలు చొప్పున ఖర్చు చేశారు. గాలివీడు, నూలివీడు, యండపల్లె గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక వసతులు, ఇతర భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.1.40 కోట్లు కేటాయించింది.


పాలవెల్లువ భవనం

రాయచోటి అభివృద్ధికి సహకరించండి

లక్కిరెడ్డిపల్లి : ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి రాయచోటి అభివృద్ధికి సహకరించాలని వైఎస్సార సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సోదరుడు గడికోట సుదీప్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కోనంపేట, బి ఎర్రగుడి గ్రామాలలో వారు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్ రెడ్డిని, రాజంపేట వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. వారు మాట్లాడుతూ జగనన్న సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాయచోటి జిల్లా కేంద్రంలో 99 శాఖలు పని చేస్తున్నాయని, రాయచోటి జిల్లా కేంద్రం కావాడం ఈ ప్రాంత అభివృద్ధికి పునాది అని అన్నారు. మన ప్రాంతం, మన ఊరు అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే శ్రీకాంత్ రెడ్డిని, మిథున్ రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి, రెడ్డయ్య, ఉమాపతి రెడ్డి, నేరుసుపల్లి ఎర్రంరెడ్డి, లక్ష్మీనారాయణ, రెడ్డయ్య, పోలిరెడ్డి సుబ్బారెడ్డి, లక్ష్మీనారాయణ, కొండూ ప్రసాద్ రెడ్డి, కాలాడి వినయ్‌కుమార్‌రెడ్డి, సిద్దక రామచంద్రారెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు, రెడ్డయ్య, నరసింహారెడ్డి, వెంకట నారాయణ రెడ్డి, సిద్ధక నాగిరెడ్డి, కేశవయ్య ,జనార్దన్ రెడ్డి, గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి, రమణయ్య, విజయభాస్కర్ రెడ్డి, శివారెడ్డి, లక్ష్మయ్య, రామచంద్ర, సంజీవరెడ్డి, వైఎస్సార్ సీపీ యువజన నాయకులు అంబాబత్తిన రమేష్, మాజీ సర్పంచ్ దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.


ఇంటింటి ప్రచారంలో ఆర్ రమేష్‌కుమార్ రెడ్డి, సుదీప్‌కుమార్ రెడ్డి, మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి

జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేద్దాం

కేవీపల్లె : వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరముందని పీలేరు, కేవీపల్లె మండలాల పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు అయ్యప్పరెడ్డి అన్నారు. మండలంలోని కేవీపల్లె పంచాయితీలోని సుగాలితాండా, ముంతవారిపల్లె, దిగువ వగళ్ల హరిజనవాడ, మల్లువారిపల్లె, నక్కల దిన్నెవడ్డిపల్లె, శిబ్యాలవారిపల్లె తదితర గ్రామాల్లో ఆదివారం వారు విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబం ఆర్థికంగా లబ్ధి పొందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, ఎంపీపీ ఈశ్వరమ్మ, సి.కె.యర్రమరెడ్డి, గజ్జెల శీన్‌రెడ్డి, యర్రమరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, సైపుల్లాఖాన్, శ్రీనివాసులు, మల్లికార్జున, సుధీర్‌రెడ్డి, తారకనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


కేవీపల్లెలో ఎన్నికల ప్రచారంలో పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా ముందుకెళదాం

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి


ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

వాల్మీకిపురం: పదేళ్లుగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోని వ్యక్తులకు ఓట్లు అడిగే హక్కు లేదని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని కూరపర్తి, మూగలమర్రి పంచాయతీల కార్యకర్తల సమావేశం ఆదివారం కూరపర్తిలో నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎళ్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకుంటే.. సమస్యలను చెప్పుకొని పరిష్కరించుకోవచ్చునన్నారు. హైదరాబాద్‌లో ఉండి, ఎన్నికల సమయంలో మాత్రమే ఓట్ల కోసం వచ్చే నాయకులకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఎన్నికలలో వైఎస్సార్‌సీపీని విజయపథంలో నడపాలన్నారు. మేనిఫెస్టో పూర్తి స్థాయిలో అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్, నాయకులు శివారెడ్డి, రమేష్ రెడ్డి, యోగేంద్ర రెడ్డి, బివి.రమణ, సివి.రమణ, తిమ్మారెడ్డి, బాబు రెడ్డి, రెడ్డెప్ప, గంగయ్య, రమణ, సదానందరెడ్డి, స్వామిరెడ్డి, చింతల ఆనందరెడ్డి, మధనమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

కలకడ : నిజాయితీగా పేదల అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రిని మళ్లీ ఆశీర్వదించాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కోరారు. మండలంలోని కదిరాయచెర్వు గ్రామాలలో మండల ప్రత్యేక ఆహ్వానితులు జివికిషోర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పివి.మిథున్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా తాను రూ.400 కోట్లు ఆర్జించినట్లు నల్లారి సోదరులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, జడ్పీటీసీ హారిక శివ ప్రసాద్, జల్లా రాజగోపాల్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, ఈశ్వర్‌నాయుడు, వెంకట్రమణరెడ్డి, రామిశెట్టి వెంకట్రమణ, చిరంజీవియాదవ్, పుల్లయ్య, సుధాకర్‌నాయుడు, శేఖర్, నాగమణి, వెంకటేష్, నరసింహారెడ్డి, మోహన్‌రాజ్, బివిరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, ద్వారక, మస్తాన్, సురేష్ నాయక్, జివి.కిషోర్, హరినాథరెడ్డి. జయచంద్రారెడ్డి పాల్గొన్నారు.

జగన్ మళ్లీ సీఎం కావాలి

పీలేరు : సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగాలంటే మరోసారి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని రేగళ్ల పంచాయతీ కాడంవారిపల్లె, బోడిరెడ్డిగారిపల్లె, రేగళ్ల కస్బా, యల్లంపల్లె, రామాపురం తదితర ప్రాంతాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీకి ఓట్లు వేస్తే బీజేపీకి ఓటు వేసినట్లేనని తెలిపారు. టీడీపీ కూటమి నాయకులు ముస్లింల నాలుగు శాతం రిజర్వేషన్ కూడా తొలగిస్తామని మాట్లాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవీ.శ్రీనాథరెడ్డి, అశోక్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, కరీముల్లా, సర్దార్‌బేగ్, ఉమాదేవి, సుభాషిణి, సిద్ధారెడ్డి, నాగరాజ, బాలకృష్ణ, మల్‌రెడ్డి, లక్ష్మణ్‌రెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.


గుర్రంకొండలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే తనయుడు చింతల సాయికృష్ణారెడ్డి

జగనన్నను ఆశీర్వదించండి

గుర్రంకొండ : జగనన్నను మరోసారి ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేయాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తనయుడు చింతల సాయికృష్ణారెడ్డి అన్నారు. గుర్రంకొండలో ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఖదీర్, జమీర్, అన్వర్, జమీర్, నాయకులు మగ్బీరాబాబు, సుధాకర్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

గుట్టపాళెంలో ప్రచారం

కలికిరి : మండలంలోని గుట్టపాళెం పంచాయతీ, కే.బర్నేపల్లి, ఆచార్ల గొల్లపల్లి, ఆచార్ల కొత్తపల్లి, జంగంపల్లి, జంగంపల్లి హరిజనవాడ తదితర ప్రాంతాల్లో పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సోదరుడు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చింతల శివానందరెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీని ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ప్రజా సేవకే పరిమితమైన రాజంపేట పార్లమెంటు సభ్యులు పీవీ.మిథున్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బాబురెడ్డి, ద్వారకనాథరెడ్డి, శ్రీకాంత్, గురు, భాస్కర్‌రెడ్డి, చెంగయ్య, ప్రసాద్, రాము, అప్పా తదితరులు పాల్గొన్నారు.


గుట్టపాళెంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చింతల శివానందరెడ్డి


ఎన్నికల ప్రచారంలో జి.వి.రాకేష్‌రెడ్డి

అభివృద్ధిని చూసి ఆదరించండి

పీలేరురూరల్ : పీలేరు పట్టణంలో జరిగిన అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీని ఆదరించాలని పార్టీ నాయకులు జి.వి.రాకేష్‌రెడ్డి అన్నారు. పీలేరు పట్టణంలోని బండ్లవంకలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పీలేరు పట్టణంలో వంద పడకల ఆస్పత్రి నిర్మాణం, అన్ని మతాలకు వేర్వేరుగా శ్మశాన స్థలాలు, పార్కులు, బైపాస్ రోడ్డు, 15 వేల ఇళ్ల పట్టాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎంపీటీసీ నరసింహారెడ్డి, కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, నాగభూషణం, కాటయ్య, సురేంద్రనాథరెడ్డి, అక్కులప్ప, సి.వి.రెడ్డి, మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

రామరాజ్యంలా జగన్ పాలన

గాలివీడు మండలంలో గడికోట శ్రీకాంత్‌రెడ్డి


గాలివీడులో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

గాలివీడు : జగన్ ఐదేళ్ల పాలన రామరాజ్యంలా కొనసాగిందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. గాలివీడు, చిలకలూరిపేట, ఉత్తర హరిజనవాడ నాయుని వారిపల్లె, అరవీటివాండ్లపల్లెల్లో శ్రీకాంత్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోమారు జగన్‌ను సీఎం చేయాలని ఆయన కోరారు. నాయునివారిపల్లెలో ఇంటింటా ఆత్మీయ స్వాగతాలు పలికారు. దళితుల ఇంట్లో ఎవరు పుట్టాలనుకుంటారంటూ చంద్రబాబు మాట్లాడారని, జగన్ తమను గుండెల్లో పెట్టుకున్నారని హరిజనవాడ వాసులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో అన్నారు. ఈ కార్యక్రమంలో వేదమూర్తిరెడ్డి, మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి, రమేష్‌రెడ్డి, ఆవుల నాగభూషన్‌రెడ్డి, ఖాదర్ మొహిద్దీన్, వేణుగోపాల్, కృష్ణ, రత్నం, శ్రీనివాసులు, సుధాకర్‌రెడ్డి, బాబురెడ్డి, బయారెడ్డి, నాగభూషన్ నాయుడు, సుబ్బారెడ్డి, గంగాధర్‌నాయుడు, సభాపతి నాయుడు, వీరాంజులునాయుడు, శ్రీనివాసులు నాయుడు, భాస్కర్‌రెడ్డి, హరి ప్రసాద్, వెంకటరమణ, శ్రీనివాసులు, నరసింహులు, ఉమాపతిరెడ్డి, మల్లికార్జుననాయుడు, కేశవరెడ్డి పాల్గొన్నారు.

మరోమారు సీఎం పీటం ఎక్కిద్దాం

సంబేపల్లె : మరోమారు జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి సీఎం పీఠం ఎక్కిద్దామని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి సతీమణి శివలీల, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నారాయణరెడ్డిపల్లి, శెట్టిపల్లి పంచాయతీల్లో ఆదివారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి, ఉపేంద్రనాథ్ రెడ్డి, రమేష్‌రెడ్డి, అలివేలమ్మ, వెంకట్రామిరెడ్డి, నాగ శ్రీలక్ష్మీ పాల్గొన్నారు.

ప్రజలకు మరింత మెరుగైన పాలన

సంబేపల్లె : జగనన్న ప్రభుత్వంలో జరిగిన మేలును ఇంటింటా వివరించాలని వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులకు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సూచించారు. మండలంలోని చెంచురెడ్డిగారిపల్లెలోని సతీష్ రెడ్డి నివాసంలో జరిగిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన పాలన, సంక్షేమ ఫలాలు అందాలంటే మరోమారు జగన్‌ను ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఉపేంద్రరెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న తల్లి గడికోట కృష్ణమ్మ

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కుటుంబం

రామాపురం : మండలంలోని సుద్దమళ్ల గ్రామం దూదేకులపల్లెలో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి సతీమణి కృష్ణమ్మ, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సోదరుడు గడికోట సందీప్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ గడికోట హరిష్‌రెడ్డి ఆదివారం భారీ జనసందోహం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మరింత మెరుగ్గా పాలన సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందాలంటే ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిలను అత్యంత మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారుల. ఈ కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, గడికోట చరణీష్‌రెడ్డి, యోగాంజల్‌రెడ్డి, రాజారెడ్డి, నాగేంద్ర, చిన్నబాష, ఇస్మాయిల్, మహబూబ్‌బాష, అల్లాబకాష్, నజీరీ, బాబయ్య, రియాజ్, ఖాదర్‌బాష, సుభహాన్, నాగశేఖర్‌రెడ్డి, దర్బార్, కాలేషా, షాజహాన్ పాల్గొన్నారు.


నారాయణరెడ్డిపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న శివలీల

కష్టపడి పనిచేయాలి

వాల్మీకిపురం : వైఎస్సార్‌సీపీ విజయం సాధించేలా కష్టపడాలని వైస్ ఎంపీపీలు వెంకట్రమణ, కిరణ్ కుమార్‌లు అన్నారు. చింతపర్తిలో ఆదివారం ఇంటింటి ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. చంద్రబాబు కూటమి చెప్పే మాటలు మోసపూరితమైనవన్నారు. అలాగే టి.సాకిరేవుపల్లిలో మండల పార్టీ అధ్యక్షులు నీళ్లభాస్కర్, శ్రీధర్‌రాయల్, సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి రమేష్, లక్ష్మీనారాయణ రెడ్డి, శ్రీనాథరెడ్డి, రామక్రిష్ణారెడ్డి, ఫారుఖ్, చెంగల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రెడ్డి సుబ్రహ్మణ్యం, మెంబరు శీన, సుధాకర, ఆనంద, రాయుడు, విద్యాధర్ రెడ్డి, క్రిష్ణారెడ్డి, ఈశ్వర్, కిషోర్, దిలీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


ఓట్లు అభ్యర్థిస్తున్న మండల పార్టీ అధ్యక్షులు నీళ్లభాస్కర్, సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి

వేసవి క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మదనపల్లె సిటీ : జిల్లాలో ఈనెల 15 నుంచి వేసవి క్రీడా శిబిరాలు ప్రారంభించనున్నట్లు డీఎస్‌డీఓ గౌస్‌బాషా తెలిపారు. వేసవి సెలవుల్లో క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరాలను ప్రముఖ క్రీడా కోచ్‌ల ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. త్వరలో ఏ ప్రాంతంలో ఏ క్రీడల శిబిరాలు జరిగే విషయాలు తెలియజేస్తామన్నారు.